పాతాళానికి గంగమ్మ

- అల్లాపూర్‌లో అడుగంటిన భూగర్భ జలాలు
- ఇష్టారీతిన బోర్ల తవ్వకాలకు అనుమతులు
- వివేకానందనగర్‌లో సత్ఫలితాలు ఇస్తున్న ఇంకుడుగుంతలు

అల్లాపూర్, మే 12 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్‌లో భూగర్భజలాలు అడుగంటాయి. కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ వర్తమానంలో ఓ కాంక్రీట్ జంగిల్‌లా మారిందనడంలో ఆశ్చర్యం లేదు. బహుళ అంతస్తుల ఇళ్లు, అద్దెలే ఆదాయ వనరుగా మేడలు.. వెరసి గాలి, సూర్యరశ్మితో సహా భూగర్భ జలం కూడా కొరవడింది. ఒకప్పుడు 200 అడుగుల బోరు వేస్తే నీరు వచ్చేది. కానీ ప్రస్తుతం 2వేల అడుగులు వేసిన చుక్క నీరు రావడం లేదు. అంటే భూగర్భజలాలు నానాటికి ఎలా పడిపోతున్నాయో అర్థం చేసుకోవచ్చు. నీటి కొరత సమస్యను అధిగమించేందుకు వివేకానందనగర్ కాలనీ వాసులు ఇంకుడుగుంతల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం అది సత్ఫలితాలనిస్తోంది.

ఎంత తవ్వినా జాడలేని నీరు..

వేసవిలో నీటి సమస్యను అధిగమించేందుకు నగర ప్రజలు ఇష్టారీతిన బోర్ల తవ్వకాలు చేపడుతున్నారు. బోర్లు వేసుకునేందుకు 1000 అడుగుల లోతు వరకే సమంజసమని, భూగర్భ నీటి నిపుణులు చెబుతున్నారు. అయినా ప్రజలు దాన్ని పెడచెవిన పెడుతున్నారు. వాల్టా చట్టాన్ని ఉల్లంఘిస్తూ 2వేల అడుగుల వరకు బోర్లు వేస్తున్నారు. ఒకప్పుడు అల్లాపూర్‌లోని తులసినగర్ లాంటి కాలనీలలో 200 అడుగులు తవ్వితే చాలు నీరు వచ్చేది. ప్రస్తుతం అదే ప్రాంతంలో వెయ్యి నుంచి 2వేల అడుగులు వేసిన నీరు రావడం లేదు. ఇటీవల అమీర్‌పేటలోని ఓ అపార్ట్‌మెంటులో రూ.10 లక్షలు వెచ్చించి మూడు రోజులు తవ్వన చుక్క నీరు కూడా రాలేదు. రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ లోపంతోనే నీటి సమస్య వచ్చిందని స్థానికులు కొందరు ఆరోపిస్తున్నారు.



వివేకానందనగర్‌లో ఓ ఇంట్లో ఏర్పాటు చేసిన ఇంకుడుగుంత

సత్ఫలితాన్నిస్తున్న ఇంకుడుగుంతలు..

అల్లాపూర్ డివిజన్‌లోని వివేకానందనగర్, గాయత్రినగర్ కాలనీలో భూగర్భజలాల పెంపుకోసం చేపట్టిన ఇంకుడుగుంతల ఏర్పాటు సత్ఫలితాన్నిస్తోంది. ఆ కాలనీ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు రోణంకి జగన్నాదం ప్రత్యేక చొరవ తీసుకుని ఇంకుడుగుంతల ఏర్పాటుకు కృషి చేశారు. ఇంకుడుగుంతల ఏర్పాటు చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను కాలనీవాసులకు వివరించారు. దీంతో కొందరు ఇళ్ళల్లో ఒట్టిపోయిన బోరుబావుల్ని ఇంజెక్షన్ హార్వెస్టింగ్ పిట్స్‌గా మలచుకున్నారు. మరికొందరు తమ ఇండ్లల్లో ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసుకున్నారు. ఇంట్లోని మురుగునీరు అందులో చేరేలా చేయడంతో సమృద్ధిగా నీరు భూమిలోకి ఇంకుతోంది. ప్రస్తుతం ఈ వేసవిలో తమ కాలనీలో నీటి సమస్య కొంత వరకు తగ్గింది.



గాయత్రి నగర్‌లో లైబ్రరీ పార్కు వద్ద ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతలోకి చేరిన వర్షపునీరు (ఫైల్)

ఇంకుడుగుంతల ఏర్పాటుకు కృషి



అల్లాపూర్ డివిజన్‌లో ఇంకుడుగుంతల ఏర్పాటుకు కృషి చేస్తున్నా. రానున్న కాలంలో నీటి కష్టాలు ఎక్కువయ్యే ప్రమాదం ఉంది. ఆ సమస్యను అధిగమించాలంటే ఇంకుడుగుంతలు తప్పనిసరి. ఈ విషయంపై కాలనీవాసులకు గతేడాది వివరించాను. కొందరు ఏర్పాటు చేసుకున్నారు. ఇలా చేయడం మూలాన ఈ సారి నీటి కష్టాలను కాస్త తగ్గించుకోగలిగాం. అందరూ తమ ఇండ్లల్లో ఇంకుడుగుంతలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి.

- రోణంకి జగన్నాథం, మాజీ అధ్యక్షుడు, వివేకానందనగర్ సంక్షేమ సంఘం



ప్రజావాణి ఫిర్యాదులను పరిశీలించి అధికారులకు సూచనలు చేస్తున్న జడ్సీ అపూర్వ్ చౌహాన్

సత్వరమే ప్రజావాణి సమస్యలు పరిష్కరించాలి

- జడ్సీ అపూర్వ్‌చౌహాన్

కేపీహెచ్‌బీకాలనీ, మే 12 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులకు సత్వరమే పరిష్కారం చూపాలని జడ్సీ అపూర్వ్‌చౌహాన్ అధికారులను ఆదేశించారు. జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. జడ్సీ అపూర్వ్‌చౌహాన్ ప్రజావాణిలో పాల్గొని ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జడ్సీ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమానికి 18 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంపై ఆయా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జడ్సీ అధికారులకు సూచించారు. కార్యాక్రమంలో కార్యాలయ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



కేకు కట్ చేస్తున్న కార్పొరేటర్ సతీమణి రాధికారెడ్డి

ఘనంగా కార్పొరేటర్ జన్మదిన వేడుకలు

బాలానగర్, మే 12 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలను డివిజన్ నాయకులు, ఆయన అభిమానులు సోమవారం ఘనంగా నిర్వహించారు. వినాయకనగర్ పార్టీ కార్యాలయం వద్ద కార్పొరేటర్ సతీమణి ఆవుల రాధికారెడ్డితో, బాలానగర్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద ఆయన అభిమానులు కేక్‌ను కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. వేడుకలకు కార్పొరేటర్ రవీదంర్‌రెడ్డి దూరంగా ఉన్నారు. దేశం కోసం సైనికులు యుద్ధం చేస్తుంటే తాను వేడుకలు చేసుకోవడం సబబు కాదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



గౌడ కులస్థుల శ్మశానవాటిక సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ నర్సింహ యాదవ్

ఎమ్మెల్యే కృషితోనే నియోజకవర్గ అభివృద్ధి

- ఓల్డుబోయినపల్లి కార్పొరేటర్ నర్సింహ యాదవ్

ఓల్డుబోయినపల్లి, మే 12 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కృషితోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని ఓల్డుబోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. డివిజన్‌లోని గౌడ కులస్థుల శ్మశానవాటిక సుందరీకరణ, అభివృద్ధి పనులను సోమవారం జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓల్డుబోయినపల్లి డివిజన్‌లో ఉన్న శ్మశానవాటికలన్నింటిని అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని చెప్పారు. గౌడ కులస్థుల శ్మశానవాటిక సుందరీకరణకు రూ.కోటి నిధులు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఏఈ గుడిమల్ల ఆశ, వర్క్‌ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, గౌడ సంఘం కమిటీ అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్, సభ్యులు మధుగౌడ్, లక్ష్మణ్‌గౌడ్, ఆంజనేయులుగౌడ్, శేఖర్‌గౌడ్, జయరాంగౌడ్, కేశవ్‌గౌడ్, వినయ్‌గౌడ్, సంతోష్ గౌడ్, అమర్‌గౌడ్, విద్యాసాగర్‌గౌడ్, గడ్డం నర్సింహ, బర్రి యాదగిరి, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న సాయిబాబుచౌదరి, లక్ష్మణ్

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- బీఆర్‌ఎస్ నాయకుడు సాయిబాబు

కేపీహెచ్‌బీకాలనీ, మే 12 (ఆంధ్రజ్యోతి): మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని బీఆర్‌ఎస్ పార్టీ కేపీహెచ్‌బీ డివిజన్ మాజీ అధ్యక్షుడు మందలపు సాయిబాబు చౌదరి సూచించారు. కేపీహెచ్‌బీ ఆరోఫేజ్‌లో రేఖారాజు ఆధ్వర్యంలో సోమవారం మాతృదినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు సాయిబాబు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తల్లిని మించిన దైవం లేదని అన్నారు. ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం నైన్ యార్డ్ అధినేత లక్ష్మణ్‌తో కలిసి మహిళలకు చీరలను ప్రదానం చేశారు. కార్యక్రమంలో మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.



ఎగ్జిబిషన్ వివరాలను వెల్లడిస్తున్న నిర్వాహకులు

కేపీహెచ్‌బీలో కశ్మీర్ ఎగ్జిబిషన్

- రెండు నెలల పాటు నిర్వహణ

కేపీహెచ్‌బీకాలనీ, మే 12 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ మలేషియన్ టౌన్‌షిప్ ఎదురుగా కాశ్మీర్ ఎగ్జిబిషన్‌ను సోమవారం నిర్వాహకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఎగ్జిబిషన్ వివరాలను వెల్లడించారు. కశ్మీర్ అందాలతో పాటు మైనస్ నాలుగు డిగ్రీల చల్లదనం ఉండేలా ఏర్పాట్లు చేసినట్టు వారు తెలిపారు. ఫుడ్‌కోర్టు, పిల్లలు ఆడుకునేందుకు పరికరాలను అందుబాటులో ఉంచామన్నారు. కుటుంబ సమేతంగా వచ్చి ఎంజాయ్ చేయడంతో పాటు షాపింగ్ చేసుకోవచ్చన్నారు. రెండు నెలల పాటు ఉండే ఎగ్జిబిషన్ ప్రతిరోజూ మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు తెరిచి ఉంటుందని నిర్వాహకులు చెప్పారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ పోరాటం

- పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి సాయిలుగౌడ్
- కూకట్‌పల్లి మండల కమిటీ ఎన్నిక

బాలానగర్, మే 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి సీపీఐ అలుపెరగని పోరాటం చేస్తోందని ఆ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి సాయిలుగౌడ్ అన్నారు. బాలానగర్‌లోని శ్రీశ్రీనగర్‌లో సోమవారం సీపీఐ కూకట్‌పల్లి మండల నాల్గో మహాసభలు నిర్వహించారు. ఈ మహాసభకు హాజరైన ఆయన మాట్లాడుతూ, మతతత్వ పార్టీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ మిత్ర పక్షమే అయినప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో రాజీలేని పోరాటం చేస్తున్నామన్నారు. ఖాళీగా ఉన్న డబుల్ బెడ్‌రూంలను అర్హులకు అందజేయాలని, రేషన్ కార్డులు వెంటనే జారీ చేయాలని, కేపీహెచ్‌బీ రమ్యా గ్రౌండ్‌లో ఇంగ్లిష్ మీడియం ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం సీపీఐ కూకట్‌పల్లి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా కృష్ణ, మనోచారి, కృష్ణాచారి, దావిద్, శివప్రసాద్, కొండల్‌రావు, రాములు, నారాయణ, చంద్రమ్మ, ఉమారాణి, అంజమ్మ, చంద్రమ్మ, నర్సింహ, నరేశ్, చందర్, కేపీహెచ్‌బీ కాలనీ సీపీఐ ఇన్‌ఛార్జిగా శివప్రసాద్ ఎన్నికయ్యారు.



నూతనంగా ఎన్నికైన కేపీహెచ్‌బీ ఇన్‌ఛార్జి శివప్రసాద్, మండల కార్యదర్శి కృష్ణ

శాంతికి చిహ్నం గౌతమ బుద్ధుడు

- హెచ్‌ఏఎల్ డీజీఎం సూర్యకుమార్‌రౌత్
- ఘనంగా బుద్ధ పూర్ణిమ వేడుకలు

బాలానగర్, మే 12 (ఆంధ్రజ్యోతి): శాంతి స్వరూపానికి చిహ్నం గౌతమ బుద్ధుడని, ప్రతి ఒక్కరూ అతని సూచనలను ఆదర్శంగా తీసుకోవాలని హెచ్‌ఏఎల్ డీజీఎం సూర్యకుమార్‌రౌత్ అన్నారు. బాలానగర్‌లోని హిందుస్థాన్ ఏరోనాటికల్స్ లిమిటెడ్(హెచ్‌ఏఎల్)లో బుద్ధ పూర్ణిమ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఏఎల్ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన ఈ వేడుకలకు ఆ సంస్థ డీజీఎం సూర్యకుమార్‌రౌత్ ముఖ్య అతిథిగా హాజరై బుద్ధుడి ప్రతిమకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, శాంతిని నెలకొల్పడంలో బుద్ధుడిని మించిన వారు లేరని, ఆయన బోధించిన సూక్తులనే ప్రపంచం మొత్తం పాటిస్తోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్(సీఎంఐఆర్) ప్రహ్లాద్, సీనియర్ మేనేజర్ సత్యనారాయణ, కార్మిక యూనియన్ అధ్యక్షుడు వెంకటాద్రి, గౌరవాధ్యక్షుడు విజయ్‌ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ణనాగరాజు, ఎస్సీ అసోసియేసన్ అధ్యక్షుడు పట్టు రమేశ్, ప్రధాన కార్యదర్శి శశికుమార్, ఎస్టీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చూడమన్ తదితరులు పాల్గొన్నారు.



బుద్ధుడి ప్రతిమకు నివాళులర్పిస్తున్న హెచ్‌ఏఎల్ ఉన్నతాధికారులు, ఉద్యోగులు

ఈ రోడ్డంటే హడల్

- రాజీవ్‌గాంధీ ఫ్లైఓవర్‌పై నిత్యం ట్రాఫిక్ జామ్
- ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులు విఫలం

కేపీహెచ్‌బీకాలనీ, మే 12 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ రోడ్డులోని రాజీవ్‌గాంధీ ఫ్లైవోవర్ రహదారిలో రవాణా నిత్యం నిలుస్తోంది. ఈ ఫ్లైవోవర్‌పై హైటెక్‌సిటీ వైపు వెళ్లాలన్నా.. జేఎన్‌టీయూ వైపు వెళ్లాలన్నా.. ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమిస్తూ వెళ్లాల్సిందే. ఆ రహదారిపై ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగితే ఇక అంతే సంగతులు. గంటల తరబడి ట్రాఫిక్ స్తంభిస్తుంది. నిత్యం ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతున్నామని వాహనదారులు పోలీసులకు విన్నవించిన ఫలితం లేదు. రాజీవ్‌గాంధీ ఫ్లైఓవర్‌పై ట్రాఫిక్‌ను నియంత్రించడంలో పోలీసులు విఫలమవుతున్నారు. తాజాగా సోమవారం ఈ ఫ్లైఓవర్‌పై కారు యాక్సిడెంట్ అయింది. దీంతో ట్రాఫిక్ స్తంభించింది. ఇది ఈ ఒక్కరోజే అనుకుంటే పొరపాటే. గత ఆదివారం నీట్ ఎగ్జామ్ రోజూ అదే పరిస్థితి. ట్రాఫిక్ ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే సమస్యను పరిష్కరించాలని వాహనదారులు కోరుతున్నారు.



రాజీవ్‌గాంధీ ఫ్లైఓవర్‌పై స్తంభించిన ట్రాఫిక్ జామ్, ఇన్‌సెట్లో ప్రమాదానికి గురైన కారు



5వ వార్డు రోడ్డులో ఇలా



కోతులబొమ్మ రోడ్డులో నిగనిగలాడుతున్న పచ్చని చెట్లు

పరుచుకున్న పచ్చదనం

అందరికీ నీడనిస్తూ ప్రగతి నగర్‌లో ఆహ్లాదాన్ని పంచుతున్న చెట్లు

నిజాంపేట్, మే 12 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ ప్రగతినగర్‌లోని వీధులన్ని పచ్చని చెట్లతో ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. నిత్యం చల్లటి వాతావరణంతో ఈ చెట్లు ప్రజలను ఆకర్షిస్తున్నాయి. 25 సంవత్సరాల క్రితం ఏర్పడిన ప్రగతినగర్ గ్రామంలో అప్పటి పాలకులు ప్రతీ ఇంట్లో, ప్రతీ వీధిలో మొక్కలు నాటారు. నాటిన మొక్కలను పెరిగేలా చేయడం, చెట్లను నరికితే పాలకులు జరిమానా విధించేవారు. అప్పటి నుంచి ప్రగతినగర్ పచ్చని చెట్లతో విరాజిల్లుతోంది. ఈ చెట్ల కింది నుంచి వెళ్లేందుకు ప్రజలు, ప్రయాణికులు ఇష్టపడుతున్నారు. బైకులు, కార్లను చెట్ల కింద పార్కు చేసుకుంటున్నారు. వీధి వ్యాపారులు కూడా చెట్ల కింద తమ వ్యాపారాలను కొనసాగిస్తున్నారు.



ప్రధాన రహదారికిరువైపులా చెట్లు



సత్యం శ్రీరంగంతో ఆలయ కమిటీ సభ్యులు

16న సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ ప్రమాణస్వీకారం

- కాంగ్రెస్ అధికార ప్రతినిధికి కమిటీ సభ్యుల ఆహ్వానం

బాలానగర్, మే 12(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలోని సీతారామచంద్రస్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ఈ నెల 16న నిర్వహిస్తున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. కాంగ్రెస్ కూకట్‌పల్లి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగంను సోమవారం కమిటీ సభ్యులు ఆయన నివాసంలో కలిశారు. ఈ మేరకు కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమానికి రావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు మాధవరం శ్రీనివాసరావు, తీగల కృష్ణారావు, వెంకట్‌రావు, కొండల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

'విద్యుత్ సమస్యను పరిష్కరించండి'

ఓల్డుబోయినపల్లి, మే 12(ఆంధ్రజ్యోతి): సమతానగర్‌లో విద్యుత్ వైర్లు ఒకదానికొకటి తగిలి తరచూ అంతరాయం కలుగుతోందని స్థానికులు అన్నారు. విద్యుత్ సరఫరా కోసం ఏర్పాటు చేసిన వైర్లకు చెట్ల కొమ్మలు తగిలిన, తీగలపై పిట్టలు కూర్చున్న ఆ వైర్లు ఒకదానికొకటి తగులుతున్నాయి. దీంతో ఫ్యూజ్ ఎగిరిపోవడం లేదా ట్రాన్స్‌ఫార్మర్‌లో మంటలు వచ్చి కరెంటు పోతోందని కాలనీవాసులు చెబుతున్నారు. ఈ విషయంపై పలుమార్లు విద్యుత్ సిబ్బందికి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని, విద్యుత్ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి కరెంటు తీగలు ఒకదానికి ఒకటి తగలకుండా చర్యలు తీసుకోవాలని సమతానగర్ కాలనీ వాసులు కోరుతున్నారు.



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

- కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

హైదర్‌నగర్, మే 12(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ జలవాయు విహార్ కాలనీలో రూ.50లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని, మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామన్నారు. అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, మే 12 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాటా 13, వంకాయ 18, బెండకాయ 35, పచ్చిమిర్చి 40, బజ్జిమిర్చి 28, కాకరకాయ 35, బీరకాయ 35, క్యాబేజీ 15, బీన్స్ 125, క్యారెట్ 23, గోబిపువ్వు 23, దొండకాయ 25, చిక్కుడుకాయ 65, గోరు చిక్కుడు 35, బీట్‌రూట్ 23, క్యాప్సికం 47, ఆలుగడ్డ 25, కీర 28, దోసకాయ 18, సొరకాయ 15, పొట్లకాయ 18, కంద 65, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 18, మామిడి కాయ 15-20, అరటికాయ 9-11, చామగడ్డ 35, ముల్లంగి 4-5, చిలగడదుంప 30, గుమ్మడికాయ 25, నిమ్మకాయలు 60-70, మునగకాయలు 5-6, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 85, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 50, లోబా 30, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు మంగళవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

వీధి కుక్కల దత్తత అభినందనీయం

హైదర్‌నగర్, మే 12(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పటేల్ కుంట పార్కులో జీహెచ్‌ఎంసీ వెంటర్నరీ వైద్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన వీధి కుక్కల దత్తత కార్యక్రమానికి కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ హాజరై కుక్క పిల్లలను దత్తత తీసుకునేవారికి అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. శునకాల దత్తత కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. రెండు పూటలా అన్నం పెడితే చాలని, అవి ఇంటి నేస్తాలై కుటుంబాన్ని రక్షిస్తాయన్నారు. కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, గాజులరామారం సర్కిల్ వెంటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగార్జున, డిప్యూటీ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, డాక్టర్ దీపక్, మురళి, గణేష్, శ్రీకాంత్, సాయి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



వీధి కుక్కల దత్తత కార్యక్రమంలో కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్



కమిషనర్ కర్ణన్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాంధీ

పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

- నగర కమిషనర్ కర్ణన్‌ను కోరిన ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్, మే 12(ఆంధ్రజ్యోతి): నగర కమిషనర్ కర్ణన్‌ను సోమవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కలిసి అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెల కొన్న పలు సమస్యలు, చేపట్టవాల్సిన అభివృద్ధి పనులపై చర్చించామని, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని కోరినట్లు తెలిపారు. సీటీ ప్లానర్ తోనూ చర్చించినట్లు చెప్పారు. శ్రీదేవి థియేటర్ రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, అపర్ణ హిల్‌పార్కు నుంచి గంగారం పెద్ద చెరువు మీదుగా గంగారం హనుమాన్ దేవాలయం వద్ద లింక్ రోడ్డు నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి పనులపై చర్చించామన్నారు. కార్యక్రమంలో మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ సీనియర్ నాయకుడు రాఘునాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దరఖాస్తులను పరిశీలిస్తున్న జీహెచ్ఎంసీ సిబ్బంది

రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన ప్రారంభం

చందానగర్, మే 12(ఆంధ్రజ్యోతి): రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను జీహెచ్ఎంసీ అధికారులు పరిశీలిస్తున్నారు. సోమవారం చందానగర్ మున్సిపల్ కల్యాణ మండపంలో దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ ప్రారంభమైంది. సర్కిల్ పరిధిలోని మాదాపూర్, హఫీజ్‌పేట్, మియాపూర్, చందానగర్ డివిజన్లలో మొత్తం 2,796 దరఖాస్తులు వచ్చాయి. గతంలో ఆన్‌లైన్‌లో చేసుకున్న దరఖాస్తులను డౌన్‌లోడ్ చేసుకుని పరిశీలిస్తున్నారు. కులాల వారీగా వర్గీకరిస్తున్నారు. రూ.50వేల లోపు, రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు, రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు, రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు, రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు రుణాలను బట్టి కేటగిరీలుగా విభజిస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తి కాగానే క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను తెలుసుకోనున్నారు. మే నెల చివరి వరకు ఈ ప్రక్రియ పూర్తి చేస్తామని చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ పి.మోహన్‌రెడ్డి తెలిపారు.

కాంగ్రెస్ నాయకుడు మహ్మద్ హబీబ్ మృతి



మహ్మద్ హబీబ్

గచ్చిబౌలి, మే 12(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహ్మద్ హబీబ్(90) సోమవారం మృతి చెందాడు. ఆయన గతంలో పీజేఆర్‌కు ముఖ్య అనుచరుడిగా ఉన్నారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ కన్వీనర్‌గా పనిచేశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సోమవారం తెల్లవారుజామున మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పలువురు నాయకులు ఆయన మృతదేహానికి నివాళులర్పించారు.

మురుగు సమస్యకు పరిష్కారం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

చందానగర్, మే 12(ఆంధ్రజ్యోతి): మురుగు నీటి సమస్యను పరిష్కరించండి అనే శీర్షికతో ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. సోమవారం ఉదయం ఎయిర్‌టెక్ మెషీన్‌తో సురభి కాలనీలో మ్యాన్‌హోల్ నుంచి పొంగిపొర్లుతున్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఆంధ్రజ్యోతికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.



చండీహోమం నిర్వహిస్తున్న వేదపండితులు

భ్రమరాంబ అమ్మవారికి పౌర్ణమి పూజలు

చందానగర్, మే 12(ఆంధ్రజ్యోతి): చందానగర్ శిల్పా ఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి ఆలయ సముదాయంలోని భ్రమరాంబ అమ్మవారికి పౌర్ణమి సందర్భంగా సోమవారం విశేష పూజలు నిర్వహించారు. పంచామృతాభిషేకం, అర్చనలు, చండీహోమం తదితర కార్యక్రమాల అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయ ఆవరణలో నిర్వహించిన చండీహోమం పూజకు దంపతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.



శ్మశానవాటిక సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ నర్సింహ యాదవ్

ఎమ్మెల్యే కృషితోనే నియోజకవర్గ అభివృద్ధి

- కార్పొరేటర్ నర్సింహయాదవ్

ఓల్డుబోయినపల్లి, మే 12 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కృషితోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని ఓల్డుబోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. డివిజన్‌లోని గౌడ కులస్థుల శ్మశానవాటిక సుందరీకరణ, అభివృద్ధి పనులను సోమవారం జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓల్డుబోయినపల్లి డివిజన్‌లో ఉన్న శ్మశానవాటికలన్నింటినీ అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారన్నారు. గౌడ కులస్థుల శ్మశానవాటిక సుందరీకరణకు రూ.కోటి నిధులు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఏఈ గుడిమల్ల ఆశ, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, గౌడ సంఘం కమిటీ అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్, సభ్యులు మధుగౌడ్, లక్ష్మణ్‌గౌడ్, ఆంజనేయులుగౌడ్, శేఖర్‌గౌడ్, జయరాంగౌడ్, కేశవ్‌గౌడ్, వినయ్‌గౌడ్, సంతోష్ గౌడ్, అమర్‌గౌడ్, విద్యాసాగర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గుంతలమయంగా రోడ్డు

- బొటానికల్ గార్డెన్ రోడ్డును తవ్వి వదిలేసిన అధికారులు
- మరమ్మతులు చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

గచ్చిబౌలి, మే 12(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఒకసారి చేయాల్సిన పనులను రెండు సార్లు చేయడం వల్ల ప్రజాధనం వృథా అవుతోంది. బొటానికల్ గార్డెన్‌కు వేసవిలో ఏర్పడే నీటి కొరత నివారణకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి సంవత్సరం ఇదే పరిస్థితి ఉండటంతో ప్రైవేటు వాహనాల ద్వారా బోరు నీటిని సరఫరా చేసేవారికి లక్షల్లో బిల్లులు చెల్లించాల్సి వస్తుంది. దీంతో ఖర్చులు తగ్గించుకుందామని ఆలోచన చేసిన అధికారులు మురుగు నీటిని శుద్ధి చేసి మొక్కలకు వాడుకునే దిశగా ఆలోచన చేశారు. ఈ ప్రాంతంలో మురుగునీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేయాలని భావించారు. బొటానికల్ గార్డెన్ పరిసర ప్రాంతాల నుంచి వెలువడే మురుగునీరు మసీదు బండలోని కిందికుంటలోకి చేరుతుంది. అక్కడి నుంచి లింగంపల్లి వైపు ఉన్న గోపీచెరువు, చాకలివాని కుంటలోకి చేరడంతో ఆ ప్రాంతమంతా అపరిశుభ్రతకు నిలయంగా మారిపోయింది. ఈ క్రమంలో మురుగు నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే ఆ నీటిని బొటానికల్ గార్డెన్‌కు వాడుకోవచ్చని ఆ దిశగా ఏర్పాట్లు చేస్తున్నారు. అందుకోసం మురుగునీటిని తరలించేందుకు మసీదు బండ కింది కుంటనుంచి సంవత్సరం క్రితం పైపులైను వేశారు. అయితే తాజాగా ఆ పైపులైన్ వెంట మరో పైపులైను వేస్తున్నారు. మురుగునీటిని తరలించేదుకు ఒక లైను కాగా, శుద్ధి చేసిన నీటిని బొటానికల్ గార్డెన్‌కు వాడుకోగా మిగిలిన నీటిని కిందకు వదిలేందుకు మరో లైను వేస్తున్నారు. అయితే రెండు లైన్లు ఒకేసారి వేయకపోవడంతో రోడ్డును పదే పదే తవ్వడంతో వాహనదారులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. మరో వైపు తవ్విన రోడ్డును సక్రమంగా పూడ్చకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు.



గుంతలమయంగా మారిన రోడ్డు

ఇబ్బందులు పడుతున్నాం



పైపులైను కోసం సక్రమంగా ఉన్న రోడ్డును తవ్వుతున్నారు. పైపులైను వేసిన తరువాత మరమ్మతులు సరిగా చేయడం లేదు. దీంతో గోతులమయంగా మారిన రోడ్లతో ఇబ్బందులు పడాల్సి వస్తుంది. చెరువు దగ్గరి నుంచి గార్డెన్ వరకు ఇదే పరిస్థితి ఉంది. అధికారులు నిత్యం రాకపోకలు సాగించే ఈ రోడ్డు పరిస్థితే ఇలా ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించిన రోడ్డుకు మరమ్మతులు చేయాలి. - జనార్దన్‌రావు, మసీదుబండ

త్వరలో మరమ్మతులు చేస్తాం

మురుగునీటిని తరలించేందుకు పైపులైను వేస్తున్నాం. పనులు పూర్తి కాగానే గుంతలు పూడ్చడం లేదని ఫిర్యాదులు వచ్చాయి. త్వరలోనే రోడ్డుకు మరమ్మతులు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం. - చిట్టిబాబు, డీజీఎం, హెచ్.ఎండబ్ల్యూఎస్

ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

గచ్చిబౌలి, మే 12(ఆంధ్రజ్యోతి): వైద్య రంగంలో ప్రధాన పాత్ర నర్సులదేనని పలువురు వక్తలు పేర్కొన్నారు. సోమవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో లింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెచ్‌సీయూ స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆచార్య అధర్ హబీబ్, రంగారెడ్డి జిల్లా సత్యసాయి సేవా సమితి కన్వీనర్ డాక్టర్ రామన్న, ప్రముఖ సోషల్ వర్కర్ దేవానంద్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫ్లోరెన్స్ నైటింగిల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఫ్లోరెన్స్ నైటింగిల్‌ను ఆదర్శంగా తీసుకుని రోగులకు నర్సులు సేవలందించాలని సూచించారు. ఈ సందర్భంగా సుమారు 30 మంది నర్సులను ఘనంగా సత్కరించి పురస్కారాలు అందజేశారు.



నర్సులను సన్మానిస్తున్న అతిథులు

ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరిష్కారం

చందానగర్, మే 12(ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ పి.మోహన్‌రెడ్డి అధికారులకు సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మూడు ఫిర్యాదులు వచ్చాయి. టౌన్‌ప్లానింగ్ 2, ఇంజనీరింగ్ విభాగానికి ఒకటి చొప్పున ఫిర్యాదులు వచ్చినట్లు ప్రజావాణి అధికారులు తెలిపారు.



జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు

గచ్చిబౌలి, మే 12(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎక్కువ ఫిర్యాదులు అక్రమ నిర్మాణాలపై వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా అక్రమ నిర్మాణాల విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని ఉప కమిషనర్ ప్రశాంతి టౌన్ ప్లానింగ్ అధికారులకు సూచించారు.

సమస్యలు పరిష్కరించండి

శేరిలింగంపల్లి డివిజన్‌లో అనేక సమస్యలు ఉన్నాయని, వెంటనే పరిష్కరించాలని బీఆర్ఎస్ నాయకులు జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడేకు విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మారబోయిన రవియాదవ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు జోనల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. లింగంపల్లి, పాపిరెడ్డికాలనీ, గోపీనగర్, మసీదుబండ తదితర ప్రాంతాల్లో దోమల బెడద తీవ్రంగా ఉందని, చెరువుల సుందరీకరణ పనులు మధ్యలోనే ఆగిపోయాయని వివరించారు. బస్తీల్లో వీధి దీపాలు వెలగడం లేదన్నారు. అన్ని సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరారు.

సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించండి

ఖైల్‌కాలనీ, మే 12(ఆంధ్రజ్యోతి): భారతీనగర్ డివిజన్‌లో భూగర్భ డ్రైనేజీ నిర్మాణాలు, మరమ్మతుల కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు జలమండలి కార్యాలయంలో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ కో ఆర్డినేటర్ ఆదర్శ్‌రెడ్డితో కలిసి రూ.2 కోట్ల పనుల కోసం వినతిపత్రం అందజేశారు. డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో ఆధునీకరించాల్సి ఉందని, పలు ప్రాంతాల్లో నూతన పైప్‌లైన్ పనులు చేపట్టాలని కోరారు. రామచంద్రాపురం ప్రధాన రహదారి, రామచంద్రారెడ్డి నగర్ కాలనీలో ఇటీవల జరిగిన జాతీయ రహదారి విస్తరణలో భాగంగా డ్రైనేజీ లైన్‌ను స్మార్ట్ వాటర్ డ్రైన్‌లో కలపడంతో సమస్య నెలకొందన్నారు. జాతీయ రహదారికి సమాంతరంగా డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. మ్యాక్ సొసైటీ, ఎల్ఐజీ కాలనీ ఫెన్సింగ్ ఏరియాలో డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని కోరారు. మ్యాక్ సొసైటీ కాలనీలో పెండింగ్‌లో ఉన్న తాగునీటి బిల్లులు వసూలు చేస్తున్నారని, వాటిని మాఫీ చేసి సమస్యను పరిష్కరించాలన్నారు.



జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి



బుద్ధుడి విగ్రహానికి నివాళులర్పించిన హెచ్ఏఎల్ ఉద్యోగులు

ఘనంగా బుద్ధ పూర్ణిమ వేడుకలు

బాలానగర్, మే 12 (ఆంధ్రజ్యోతి): శాంతికి చిహ్నం గౌతమ బుద్ధుడని, ప్రతి ఒక్కరూ ఆయన సూచనలను ఆదర్శంగా తీసుకోవాలని హెచ్ఏఎల్ డీజీఎం సూర్యకుమార్‌రౌత్ అన్నారు. బాలానగర్‌లోని హిందుస్థాన్ ఏరోనాటికల్స్ లిమిటెడ్(హెచ్ఏఎల్)లో బుద్ధ పూర్ణిమ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. హెచ్ఏఎల్ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన ఈ వేడుకలకు సంస్థ డీజీఎం సూర్యకుమార్ రౌత్ ముఖ్య అతిథిగా హాజరై బుద్ధుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శాంతిని నెలకొల్పడంలో బుద్ధుడిని మించిన వారు లేరని, ఆయన బోధించిన సూక్తులనే ప్రపంచం మొత్తం పాటిస్తోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్(సీఎంఐఆర్) ప్రహ్లాద్, సీనియర్ మేనేజర్ సత్యనారాయణ, కార్మిక యూనియన్ అధ్యక్షుడు వెంకటాద్రి, గౌరవాధ్యక్షుడు విజయ్‌ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు, ఎస్సీ అసోసియేసన్ అధ్యక్షుడు పట్టు రమేష్, ప్రధాన కార్యదర్శి శశికుమార్, ఎస్టీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చూడమన్ తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న సాయిబాబుచౌదరి, లక్ష్మణ్

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- బీఆర్ఎస్ నాయకుడు సాయిబాబు

కేపీహెచ్‌బీకాలనీ, మే 12 (ఆంధ్రజ్యోతి): మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని బీఆర్ఎస్ పార్టీ కేపీహెచ్‌బీ డివిజన్ మాజీ అధ్యక్షుడు మందలపు సాయిబాబు చౌదరి సూచించారు. కేపీహెచ్‌బీ ఆరో ఫేజ్‌లో రేఖారాజు ఆధ్వర్యంలో సోమవారం మాతృదినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సాయిబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లిని మించిన దైవం లేదని, ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. అనంతరం నైన్ యార్డ్ అధినేత లక్ష్మణ్‌తో కలిసి మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.



గరుడ వాహనంపై విహరిస్తున్న స్వామివారు

ఘనంగా నరసింహస్వామి కల్యాణోత్సవం

ఖైల్‌కాలనీ, మే 12(ఆంధ్రజ్యోతి): అభిషేక లక్ష్మీనరసింహుని కల్యాణం రమణీయంగా జరిగింది. ఖైల్ టౌన్‌షిప్‌లోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో జరుగుతున్న బహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం నిత్యపూజలతో పాటు విశేష హోమాలు జరిగాయి. సేవాకాలం, శాంతిపాఠం, వేదవిన్నపం, ద్వారతోరణ పూజ, నిత్యహోమం, నిత్య పూర్ణాహుతి, బలిహరణ, మంగళాశాసనం, స్వామివారికి తామరపువ్వులతో విశేష అర్చన నిర్వహించి అలంకరించారు. రుణవిమోచన హోమం, చతుస్థాన అర్చన, చక్రమండలారాధన జరిగాయి. సాయంత్రం విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించారు. స్వామివారి దశావతార మండపంలో లక్ష్మీనరసింహ స్వామి దివ్యకల్యాణ మహోత్సవం నిర్వహించారు. అనంతరం స్వామివారిని గరుడ వాహనంపై ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరైన స్వామివారిని దర్శించుకున్నారు.



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

- కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

హైదర్‌నగర్, మే 12(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ జలవాయు విహార్ కాలనీలో రూ.50లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని, మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామన్నారు. అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



వీధి కుక్కల దత్తత కార్యక్రమంలో కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

వీధి కుక్కల దత్తత అభినందనీయం

హైదర్‌నగర్, మే 12(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పటేల్‌కుంట పార్కులో జీహెచ్ఎంసీ వెంటర్నరీ వైద్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన వీధి కుక్కల దత్తత కార్యక్రమానికి కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ హాజరై కుక్కపిల్లలను దత్తత తీసుకునేవారికి అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. శునకాల దత్తత కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. రెండు పూటలా అన్నం పెడితే చాలని, అవి ఇంటి నేస్తాలై కుటుంబాన్ని రక్షిస్తాయన్నారు. కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, గాజులరామారం సర్కిల్ వెంటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగార్జున, డిప్యూటీ డైరెక్టర్ వెంకటరెడ్డి, డాక్టర్ దీపక్, మురళి, గణేష్, శ్రీకాంత్, సాయి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

మియాపూర్, మే 12(ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన ఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గోపాల్‌రావునగర్ కాలనీలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన రామ్‌లాల్(25) భార్య జాను, కుమారుడు ఆదిత్యతో కలిసి గోపాల్‌నగర్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. రామ్‌లాల్ కూలి పనికి, జాను ఇళ్లలో పనులకు వెళ్తుంటారు. భార్యాభర్తల మధ్య నిత్యం గొడవలు జరుగుతుండగా రామ్‌లాల్ మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో కొన్ని రోజుల క్రితం భార్యతో గొడవపడిన రామ్‌లాల్ తన తండ్రి లక్ష్మణ్‌నాయక్ వద్ద ఉంటున్నాడు. ఈ నెల 10న బయటకి వెళ్లి వస్తానని చెప్పి తండ్రి ఫోన్ తీసుకుని వెళ్లాడు. ఎంతకీ తిరిగి రాకపోవడంతో లక్ష్మణ్‌నాయక్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ నేపథ్యంలో గోపాల్‌రావునగర్ అపార్ట్‌మెంట్స్ మధ్యలో దుర్వాసన వస్తుందని స్థానికులు సమాచారం అందించగా అక్కడకు చేరుకున్న పోలీసులు రామ్‌లాల్ మృతదేహాన్ని గుర్తించారు. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఎగ్జిబిషన్ వివరాలను వెల్లడిస్తున్న నిర్వాహకులు

కేపీహెచ్‌బీలో కశ్మీర్ ఎగ్జిబిషన్

- రెండు నెలల పాటు నిర్వహణ

కేపీహెచ్‌బీకాలనీ, మే 12 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ మలేషియన్ టౌన్‌షిప్ ఎదురుగా కశ్మీర్ ఎగ్జిబిషన్‌ను సోమవారం నిర్వాహకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఎగ్జిబిషన్ వివరాలను వెల్లడించారు. కశ్మీర్ అందాలతో పాటు మైనస్ నాలుగు డిగ్రీల చల్లదనం ఉండేలా ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. ఫుడ్ కోర్టు, పిల్లలు ఆడుకునేందుకు పరికరాలను అందుబాటులో ఉంచామన్నారు. కుటుంబ సమేతంగా వచ్చి ఎంజాయ్ చేయడంతో పాటు షాపింగ్ చేసుకోవచ్చన్నారు. రెండు నెలల పాటు కొనసాగే ఈ ఎగ్జిబిషన్ ప్రతిరోజూ మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు తెరిచి ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

ప్రజాపాలన సేవా కేంద్రాలకు తాళం

నిరుపయోగంగా మారిన కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం

కుత్బుల్లాపూర్, మే 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్దకే పాలన అంటూ ప్రారంభించిన ప్రజాపాలన సేవా కేంద్రాలు నిరుపయోగంగా మారుతున్నాయి. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమానికి అధికారులు తూట్లు పొడుస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. ప్రజలు మున్సిపల్ కార్యాలయానికి రావాలంటే వ్యయ ప్రయాసలతో పాటు సమయం వృథా కాకుండా ఉండేందుకు ప్రభుత్వం ప్రజాపాలన కేంద్రాలను అందుబాటులోకి తెచ్చింది. సెలవు రోజుల్లో మినహా ప్రతీ రోజు ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలి. కానీ కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో వారు ప్రజలకు అందుబాటులో ఉండడంలేదు. ఉదయం ఏదో అలా వచ్చామా.. అన్నట్లుగా ఆపరేటర్ రావడం, తాళాలు తీసి కాసేపు కూర్చుని వెళ్లిపోవడం పరిపాటిగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. వచ్చిన కాసేపైనా సమయానికి వస్తే బాగుంటుందని, సమయ పాలన పాటించడంలేదనే విమర్శలు లేకపోలేదు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని నాలుగు కార్యాలయాల పరిస్థితి ఇదే విధం గా ఉందని, అందుబాటులోకి తీసుకువచ్చి పౌరసేవలను అందించాలని ప్రజలు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

మరో పనిలో అధికారులు బిజీ



రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలనలో అధికారులు, సిబ్బంది బిజీగా ఉన్నారు. ప్రజాపాలన సేవా కేంద్రాలలో అందరూ ఉండకపోయినా కొందరైనా ఉంటారు.

- నర్సింహ, కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్



తాళం వేసిన ఉన్న పద్మానగర్‌లోని కుత్బుల్లాపూర్ డివిజన్ కార్యాలయం



సుభాష్‌నగర్ కేంద్రంలో విధుల్లో ఉన్నది ఆపరేటర్ ఒక్కరే



బుద్ధ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద

మానవాళికి మార్గ దర్శకుడు బుద్ధుడు : వివేకానంద

పేట్‌బషీరాబాద్, మే 12(ఆంధ్రజ్యోతి): సుభాష్‌నగర్ డివిజన్‌లోని సాయిబాబానగర్ నక్షన్ బుద్ధ విగ్రహ దేవాలయంలో నిర్వహించిన బుద్ధ జయంతి కార్యాక్రమానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథులుగా హాజరై ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోపంతో కాకుండా శాంతి, సహనంతో ప్రపంచాన్ని జయించవచ్చునని, బాహ్య శత్రువుల కంటే మన అంతర్గత అహంకారాన్ని జయించడం గొప్ప విషయమని, మానవాళికి దిశా నిర్దేశం చేసిన మార్గ దర్శకుడు బుద్ధభగవాన్ అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మన్నె రాజు, యశ్వంత్ జోన్డెల్ భీమ్‌రావు, కాండే దిలీప్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



తన నివాసంలో ప్రజల సమస్యలు తెలుసుకొంటున్న శ్రీశైలంగౌడ్

నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తా: కూన

షాపూర్‌నగర్, మే 12 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధికి కృషిచేస్తానని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. సోమవారం షాపూర్‌నగర్‌లోని తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో పలు స్థానిక సమస్యలతో వచ్చిన ప్రజలను వివరాలు అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధికి తన వంతు తోడ్పాటు అందిస్తానన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరించడానికి కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పార్కు స్థలాల్లో ఆక్రమణలను అడ్డుకోవాలి

ప్రజావాణిలో మహాదేవపురం కాలనీ వాసుల వినతి

గాజులరామారం, మే 12 (ఆంధ్రజ్యోతి: పార్కు స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో జోనల్ కమిషనర్ అపూర్వచౌహన్, గాజులరామారం డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డికి గాజులరామారం డివిజన్ మహాదేవపురం కాలనీ వాసులు వినతి ప్రతం అందజేశారు. మహాదేవపురం కాలనీ, కైలాస్‌హిల్స్ కాలనీలో పార్కుల కోసం కేటాయించిన స్థలంలో కొందరు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, గతంలో అన్ని ఆధారాలతో టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని అధికారులకు తెలిపారు. ఇదే అదనుగా భావించిన నిర్మాణ దారులు తమ పనిని వేగవంతంగా చేస్తున్నారని, ఈ విషయంలో గతంలో హైకోర్టును సంప్రదించగా పార్కు స్థలాల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని కోర్టు ఆదేశించినా పట్టించుకోవడం లేదని వారికి తెలిపారు. ప్రభుత్వ స్థలాలను కాపాడడానికి హైడ్రా ఏర్పాటు చేసి, తగిన చర్యలు తీసుకుంటున్నా, గాజుల రామారం సర్కిల్ తమకేదీ పట్టనట్లు వ్యవహరిస్తుందని, ఈ నిర్మాణాలకు పరోక్షంగా అధికారులే సహకరిస్తున్నారని తెలిపారు.



సమావేశంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్, తదితరులు

ప్రజల కోసం పోరాడేది కమ్యూనిస్టులే: సీపీఐ

గాజులరామారం, మే 12 (ఆంధ్రజ్యోతి): అధికారం కోసం కాకుండా, ప్రజల కోసం పోరాడే పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్ అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్‌లోని బీరప్ప నగర్, లెనిన్ నగర్‌లో సీపీఐ కార్యదర్శి హరినాథ్, సాయిలు ఆధ్వర్యంలో సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మూడు సంవత్సరాలకొకసారి కమ్యూనిస్టుపార్టీ నూతన నాయకత్వాన్ని ఎన్నుకోవడం ఆనవాయితీగా వస్తుందని, గత నాయకుల సమక్షంలో నూతన నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. పార్టీ బలోపేతం కోసం చేయాల్సిన కార్యాక్రమాలు ఇండ్లు లేని నిరుపేదలకు ఇళ్లు ఇవ్వడం కోసం పార్టీ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మహిళా సమితి జిల్లా అధ్యక్షురాలు హేమావతి, కోశాధికారి సదానందా, దక్షిణామూర్తి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ పరిధిలో చెట్టు మొదలును తొలగించిన అధికారులు

రోడ్డుపై ఉన్న చెట్టు మొదలు తొలగింపు

కుత్బుల్లాపూర్, మే 12 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతంలో ఉన్న సమస్యలపై సోమవారం 'ఆంధ్రజ్యోతి'లో సమస్యల సుడిగుండంలో కుత్బుల్లాపూర్ అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఉదయం చెట్టును తొలగించడంతో సమస్య పరిష్కారమైంది.

ఈ రోడ్డుకు ప్యాచ్‌వర్కు పనులు చేయరూ?



కంకరతేలి ప్రమాదంగా మారిన రోడ్డు

షాపూర్‌నగర్, మే 12 (ఆంధ్రజ్యోతి): తవ్వి వదిలేసిన రోడ్డు కంకరతేలి, గుంతలుగా మారండంతో నిత్యం నీరు నిలువ ఉండి వాహనాలు, పాదచారుల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. గాజుల రామారం డివిజన్ హెచ్‌ఏఎల్ కాలనీలోని నాల్గవ రోడ్డులో డ్రైనేజీ పైపులైనుకోసం తవ్వి రెండేళ్లు కావస్తున్నా ఇంతవరకు ప్యాచ్‌వర్కు పనులు చేయకపోవడంతో ఈ రోడ్డు కంకరతేలి మురుగుమయంగా మారింది. దీంతో నిత్యం వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. సమస్యను పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

20న దేశవ్యాప్త సమ్మెకు కదిలిరండి: సీఐటీయూ



గోడప్రతికను ఆవిష్కరిస్తున్న ఆల్ ట్రేడ్ యూనియన్స్ నాయకులు

నిజాంపేట్ , మే 12 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 20వ తేదీన కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు నిర్ణయించిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు చంద్రశేఖర్, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఏసురత్నం తదితరులు కార్మికులకు పిలుపు నిచ్చారు. సోమవారం ప్రగతినగర్‌లోని సుందరయ్య భవన్‌లో ఆల్ ట్రేడ్ యూనియన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకు లు బాచుపల్లి అలీఫ్ ఏరియాలోని పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులందరూ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం కార్మికులను బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల ప్రైవేటీ కరణను వెంటనే ఆపాలని కోరారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 78 ఏళ్లయినా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు నేడు కేంద్ర ప్రభుత్వం హామీ తలపెట్టిందన్నారు. 4 లేబర్ కోడ్స్‌ను తిప్పి కొట్టి, కార్మిక చట్టాలను కాపాడుకోవలసిన బాధ్యత కార్మికుల ముందున్న తక్షణ కర్తవ్యమన్నారు. కాంట్రాక్టు కార్మికులందరిని పర్మినెంట్ చేసి, కనీస వేతనం రూ. 26 వేలు చేయాలన్నారు. పోరాటంలో కార్మికులందరూ పాల్గొని కేంద్రం మెడలు వంచేలా కృషి చేయాలన్నారు. అనంతరం సార్వత్రిక దేశ వ్యాప్త సమ్మె గోడ పత్రికను విడుదల చేశారు. సమావేశంలో ఐఎన్‌టీయూసీ జిల్లా కార్యదర్శి విజయ్‌చంద్ర, తెలంగాణ మున్సిపల్ వర్క్స్‌ఎంప్లాయిస్ యూనియన్ ఉపాధ్యక్షులు పెంట య్య, ఏఐటీయూసీ బాచుపల్లి మండల కార్యదర్శి శ్రీనివాస్, ఏఐటీయూసీ నాయకులు తిరుమలరావు, సీఐటీయూ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న కార్మిక నాయకులు

జగద్గిరిగుట్ట, గాంధీనగర్‌లో ర్యాలీ

పేట్‌బషీరాబాద్, మే 12 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత కార్మిక సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మికుల సంఘాల నాయకులు జగద్గిరిగుట్ట, గాంధీనగర్ పారిశ్రామిక వాడల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఐలయ్య గౌడ్, కార్మిక నాయకులు చింతల నాగరాజులు మాట్లాడుతూ భారత దేశాభివృద్ధి, పురోగతి భారత కార్మికుల శ్రమపై ఉందని, నేడు దేశ సైన్యం మిషన్ గన్‌లు, యుద్ధవిమానాలు, రాకెట్ల తయారీలో కార్మికుల చెమట చుక్కలు దాగి ఉన్నాయని గుర్తు చేశారు. దేశ సంపదను పెంచే కార్మికుల హక్కులను బీజేపీ మోడీ ప్రభుత్వం కాలరాస్తూ, చట్టాలను రద్దు చేసి, నాలుగు భాగాలుగా విభజించిన కోడ్‌లను వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం జనార్ధన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

మియాపూర్, మే 12(ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన ఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గోపాల్‌రావునగర్ కాలనీలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన రామ్‌లాల్(25) భార్య జాను, కుమారుడు ఆదిత్యతో కలిసి గోపాల్‌నగర్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. రామ్‌లాల్ కూలి పనికి, జాను ఇళ్లలో పనులకు వెళ్తుంటారు. భార్యాభర్తల మధ్య నిత్యం గొడవలు జరుగుతుండగా రామ్‌లాల్ మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో కొన్ని రోజుల క్రితం భార్య తో గొడవపడిన రామ్‌లాల్ తన తండ్రి లక్ష్మణ్‌నాయక్ వద్ద ఉంటున్నాడు. ఈ నెల 10న బయటకి వెళ్లి వస్తానని చెప్పి తండ్రి ఫోన్ తీసుకుని వెళ్లాడు. ఎంతకీ తిరిగి రాకపోవడంతో లక్ష్మణ్‌నాయక్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ నేపథ్యంలో గోపాల్‌రావునగర్ అపార్ట్‌మెంట్స్ మధ్యలో దుర్వాసన వస్తుందని స్థానికులు సమాచారం అందించగా అక్కడకు చేరుకున్న పోలీసులు రామ్‌లాల్ మృతదేహాన్ని గుర్తించారు. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



వీధి కుక్కల దత్తత కార్యక్రమంలో కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

వీధి కుక్కల దత్తత అభినందనీయం

హైదర్‌నగర్, మే 12(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పటేల్‌కుంట పార్కులో జీహెచ్‌ఎంసీ వెంటర్నరీ వైద్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన వీధి కుక్కల దత్తత కార్యక్రమానికి కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ హాజరై కుక్కపిల్లలను దత్తత తీసుకునేవారికి అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. శునకాల దత్తత కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. రెండు పూటలా అన్నం పెడితే చాలని, అవి ఇంటి నేస్తాలై కుటుంబాన్ని రక్షిస్తాయన్నారు. కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, గాజులరామారం సర్కిల్ వెంటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగార్జున, డిప్యూటీ డైరెక్టర్ వెంకటరెడ్డి, డాక్టర్ దీపక్, మురళి, గణేష్, శ్రీకాంత్, సాయి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



కమిషనర్ కర్ణన్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాంధీ

పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

నగర కమిషనర్ కర్ణన్‌ను కోరిన ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్, మే 12(ఆంధ్రజ్యోతి): నగర కమిషనర్ కర్ణన్‌ను సోమవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కలిసి అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవాల్సిన అభివృద్ధి పనులపై చర్చించామని, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని కోరినట్లు తెలిపారు. సీటీ ప్లానర్‌తోనూ చర్చించినట్లు చెప్పారు. శ్రీదేవి థియేటర్ రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, అపర్ణ హిల్ పార్కు నుంచి గంగారం పెద్ద చెరువు మీదుగా గంగారం హనుమాన్ దేవాలయం వద్ద లింక్ రోడ్డు నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి పనులపై చర్చించామన్నారు.



గాజులరామారం అటవీ ప్రాంతంలో నిప్పంటుకుని కాలిపోతున్న గడ్డి

హెచ్‌ఎంటీ అటవీ ప్రాంతంలో చెత్తకు నిప్పు

కుత్బుల్లాపూర్, మే 12 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ పరిధిలో హెచ్‌ఎంటీ అటవీ ప్రాంతం వందల ఎకరాల్లో విస్తరించి ఉంది. ఎండలు తీవ్రంగా కొడుతుండడంతో గడ్డి ఎండిపోయింది. అయితే సోమవారం అటవీ ప్రాంతంలోని గడ్డికి నిప్పంటుకుని కాలిపోయింది. పక్కనే సబ్ స్టేషన్ ఉండడంతో మంటలు భారీగా వస్తే పెను ప్రమాదం జరుగుతుందని అధికారులు, స్థానికులు ఆందోళనకు గురయ్యారు. కాసేపటి తర్వాత మంటలు ఆరిపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఎవరో పోకిరీలు సిగరెట్ తాగి పడేయడంతోనే కాలిపోయి ఉంటుందని స్థానికులు చర్చించుకుంటున్నారు.



డీసీ నర్సింహకు ఫిర్యాదు చేస్తున్న కాలనీ వాసులు

ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ

కుత్బుల్లాపూర్, మే 12 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలో సోమవారం జరిగిన ప్రజావాణిలో ప్రజలు భాగస్వాములై సమస్యలను పరిష్కరించాలని పలు దరఖాస్తు చేసుకున్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో టౌన్ ప్లానింగ్‌కు 2, ఇంజినీరింగ్ విభాగానికి 3 దరఖాస్తులు వచ్చినట్లు డీసీ నర్సింహ తెలిపారు. గాజులరామారం సర్కిల్ పరిధిలో ఇంజినీరింగ్ విభాగానికి 3, విద్యుత్ విభాగానికి 2, టౌన్ ప్లానింగ్ విభాగానికి ఒకరు దరఖాస్తు చేసుకున్నట్లు డీసీ మల్లారెడ్డి తెలిపారు.

ప్రధానంగా సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని సూరారం కాలనీ బస్టాండ్ సమీపంలోని నందనవనం పార్కు కాంపౌండ్ వాల్‌ను గుర్తు తెలియని వ్యక్తులు కూల్చారని వీడియోలతో సహా చూపుతూ డీసీ నర్సింహకు ఫిర్యాదు చేశారు. సదరు పార్కును ఆక్రమించేయత్నం జరుగుతుంద ని, ప్రజా అవసరాలకోసం దానికి ప్రహరీ కట్టించడంతో పాటు చుట్టూతా జాలి ఏర్పాటు చేయించాలని కోరగా అధికారులు సానుకూలంగా స్పందించారు.

బాచుపల్లిలో పొల్యూషన్‌ను అరికట్టాలని ధర్నాలు

నిజాంపేట్, మే 12 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ బాచుపల్లి ప్రాంతంలో సోమవారం సాయంత్రం 5 గంటల నుంచి దుర్గంధ భరితమైన కాలుష్యం సమస్యతో ప్రజలు ఉక్కిరిబిక్కిరయ్యారు. ఇదే విషయమై బాచుపల్లి ప్రాంతంలో పలు కాలనీల ప్రజలు ధర్నాలు, ర్యాలీలు నిర్వహించారు. పొల్యూషన్ అరికట్టాలని డిమాండ్ చేశారు. చివరకు సనత్‌నగర్‌లోని పీసీబీ కార్యాలయం వద్ద ఆందోళన చేసి వినతి పత్రాలు అందించారు. ఈప్రాంతంలోని మల్లంపేటలోని బాచుపల్లి, నిజాంపేట వరకు అనేక కాలనీల ప్రజలు పొల్యూషన్ అరికట్టాలని మహిళలు, చిన్నారులు, ప్లకార్డు చేత బట్టి, 1వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆధ్వర్యంలో అనేక ప్రయత్నాలు చేశారు. అధికారులు వచ్చారు. వెళ్లారు, మీటర్లు పెడుతున్నాం అన్నారు. అయినా ఎక్కడా ఫలితం కనిపించలేదు. సోమవారం సాయంత్రం 5 గంటల నుంచి కాలుష్య సమస్యతో ప్రజలు ఉక్కిరిబిక్కిరయ్యారు.

పరుచుకున్న పచ్చదనం




5వ వార్డు రోడ్డులో..



కోతులబొమ్మ రోడ్డులో పచ్చని చెట్లు

అందరికీ నీడనిస్తూ ప్రగతి నగర్‌లో ఆహ్లాదాన్ని పంచుతున్న చెట్లు

నిజాంపేట్ , మే 12 (ఆంధ్రజ్యోతి): దంచి కొడుతున్న ఎండాకాలంలో కూడా నిజాంపేట్ కార్పొరేషన్ ప్రగతినగర్‌లో మాత్రం ఏ వీధి, ఏ రోడ్డు పక్కన చూసినా పచ్చని చెట్లతో ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. నిత్యం చల్లటి వాతావరణంతో ఈ చెట్లు ప్రజలను ఆకర్షిస్తున్నాయి. ప్రగతినగర్ గ్రామం ఏర్పడిన 25 సంవత్సరాల క్రితం నుంచి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో అప్పటి పాలకులు ప్రతీ ఇంట్లో, ప్రతీ వీధిలో నాటిన మొక్కలు పెరిగేలా చెయ్యడం, చెట్లను కొట్టివేస్తే జరిమానా విధించడం వంటి నిబంధనలు అప్పట్లోనే తీసుకు వచ్చారు. అప్పటి నుంచి ప్రగతినగర్ పచ్చని చెట్లతో విరాజిల్లుతోంది. బైక్‌లు, కార్లు, నిలబెట్టాలన్నా, మామూలుగా ఇతర ప్రాంతాల్లో ఎండలో పెట్టాలి కానీ ఇక్కడ ప్రతీ చెట్టు నీడనిస్తుంది. ఎండలో ఎండకుండా రక్షణ ఇస్తుంది. దీని వలన వీధి వ్యాపారులు కూడా చల్లదనంలో తమ వ్యాపారాలను కొనసాగిస్తున్నారు.



ప్రధాన రహదారిలో అలుముకున్న పచ్చని చెట్లు

రాజీవ్ యువ వికాసం ప్రక్రియ ప్రారంభం

చందానగర్, మే 12(ఆంధ్రజ్యోతి): రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను జీహెచ్‌ఎంసీ అధికారులు పరిశీలిస్తున్నారు. సోమవారం చందానగర్ మున్సిపల్ కల్యాణ మండపంలో దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ ప్రారంభమైంది. చందానగర్ డివిజన్లలో మొత్తం 2,796 దరఖాస్తులు వచ్చాయి.



స్పందన..

చెత్త తరలింపులో నిర్లక్ష్యం అనే శీర్షికన ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి ఇలా అధికారులు స్పందించారు. రంగారెడ్డినగర్ డివిజన్‌లోని గాంధీనగర్ నుంచి గుబురు గుట్టకు వెళ్లే చౌరస్తాలో చెత్త కుప్పలు పేరుకుపోయాయి. దీంతో సిబ్బంది చెత్తను తొలగించారు.

- పేట్‌బషీరాబాద్, (ఆంధ్రజ్యోతి)